భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ హైదరాబాద్
भारतीय प्रौद्योगिकी संस्थान हैदराबाद
Indian Institute of Technology Hyderabad

Bank of India
Relationship beyond banking

**Media Release**

## Bank of India's CyberShield Hackathon 2026 Concludes at IIT Hyderabad

### Highlights:

- 2936 registrations received from across India; 72 shortlisted teams and individuals presented technology-led solutions to address emerging financial-sector cybersecurity challenges

**Hyderabad, 28 August 2026: Bank of India successfully concluded the Grand Finale of CyberShield Hackathon 2026 at the Indian Institute of Technology Hyderabad (IIT-H) on 27th and 28th August 2026.**

**The PSB's Cybersecurity, Fraud & Artificial Intelligence Hackathon 2026 was organised by Bank of India in collaboration with IIT Hyderabad is an initiative of the Department of Financial Services (DFS), Ministry of Finance, Government of India, and the Indian Banks' Association (IBA).**

The initiative seeks to strengthen collaboration among public sector banks, academic institutions and young innovators to develop technology-led solutions for real-world challenges in banking and financial services.

Bank of India and IIT-H entered a Memorandum of Understanding for the 2026 edition, under which IIT-H provided institutional, technical, logistical and event-related support for conducting the various stages of the hackathon.

**The Bank invited solutions for the following two problem statements:**

- **Harnessing Generative AI For Automated Reverse Engineering, Static and Dynamic Analysis, And Risk Scoring of Fraudulent Mobile Applications (APKs) And Malware.**
- **Developing An AI/ML-Enabled Solution to Detect Suspicious Transactions and Mule Accounts by Analysing Financial Transactions, Fraud-Monitoring and Transaction-Monitoring Alerts, and Government Cyber-Fraud Alerts or Tickets, While Helping Prevent The Circulation Of Fraudulent Proceeds Through Mule Accounts.**

The hackathon received an encouraging response, with 2,936 registrations from teams and individuals. Following scrutiny and assessment by the evaluation committee of IIT-H, 72 registrations (36 for each problem statement) were shortlisted for the prototype presentation stage. **These comprised 68** teams and **4** individual participants, collectively representing **232** participants.

During the first day of the Grand Finale on 27 August, the shortlisted participants presented their prototypes before evaluation panels comprising of Senior Bank executives, IIT-H faculty members.

Based on the assessments, 18 finalists, nine under each problem statement, advanced to the final round on 28 August. The entries were evaluated on parameters including innovation, technical soundness, explainability, scalability, user experience and prototype evaluation. Six winning entries, comprising the top three solutions under each problem statement, were selected.

**Winners of CyberShield Hackathon 2026**
**Problem Statement 1: Harnessing Generative AI for Automated Reverse Engineering, Static and Dynamic Analysis, and Risk Scoring of Fraudulent Mobile Applications (APKs) and Malware.**

- **First Prize:** Team Vijaya -- Arismita Mukherjee, Harsh Mohta, Sarthak Maheshwari, Chandrahas Reddy from International Institute of Information Technology, Bangalore
- **Second Prize:** Team Fi -- Rahul Jaluthria, Danish Verma, Varun Gupta, Avneet Kaur from Chandigarh University, Chandigarh
- **Third Prize:** Team LogicFoundry -- Mrunali Deepak Patil, Prajin Sudarshan Patil, Sujal Jitendra Deshmukh from National Institute Of Technology, Goa

**Problem Statement 2**
**Developing an AI/ML-based solution for detecting suspicious transactions and mule accounts by ingesting financial transactions, fraud-monitoring solution alerts, transaction-monitoring system alerts, and government cyber-fraud alerts/tickets. The solution should also help prevent the circulation of fraudulent proceeds through mule accounts.**

- **First Prize:** Team weAreWinners -- Harshit Gautam, Shubhi Jain, Aarushi Chawla, Amartya Singh from Indraprastha Institute of Information Technology, Delhi
- **Second Prize:** Team Vijaya , Arismita Mukherjee, Harsh Mohta, Sarthak Maheshwari, Chandrahas Reddy from International Institute of Information Technology, Bangalore
- **Third Prize:** Team LUNA LUPA, Sanjith K S, K M Pradhyut, Samatma Bharadwaj, Sai Kishan A from PES UNIVERSITY, Bengaluru

**The competition offers a total prize pool of ₹20.00 lakhs. For each problem statement, the 1st, 2nd, and 3rd prize winners will be awarded ₹5.00 lakhs, ₹3.00 lakhs, and ₹2.00 lakhs, respectively. In addition, all participants will receive a Certificate of Participation.**

**The valedictory ceremony was graced by Shri Rajneesh Karnatak, Managing Director & CEO, Bank of India;** Dr. Deepak Kumar, Director IDRBT, Prof. B S Murty, Director, IIT Hyderabad, Shri Venkat Rao, Registrar, IIT Hyderabad, Prof. Sobhan Babu, IIT Hyderabad; Shri P. Hari Kishan, Chief General Manager & Chief Risk Officer, Bank of India; Shri Satyendra Singh, CGM & Chief Information Officer, Bank of India; and other senior representatives from Bank of India, IIT Hyderabad, CDAC and IDRBT. Presentation from McKinsey and EY team was given on final day of Hackathon series to all dignitaries.

**Shri Rajneesh Karnatak, Managing Director & CEO, Bank of India s**peaking on the occasion, said, *"The growing sophistication of digital fraud requires banks to continuously strengthen their technological*

*capabilities and collaborate with the wider innovation ecosystem.* ***CyberShield*** *Hackathon 2026 has brought together talented young minds to develop practical solutions to pressing cybersecurity challenges. The strong participation received this year reflects the enthusiasm among India's students and innovators to contribute to building a safer and more resilient digital banking ecosystem."*

**Dr. Deepak Kumar, Director,IDRBT,** said, *"As India's digital financial ecosystem expands, strengthening cybersecurity and fraud-prevention capabilities remains a shared priority. Collaboration among public sector banks, academic institutions and young innovators can accelerate the development of practical and scalable solutions to emerging risks. Initiatives such as CyberShield Hackathon provide an important platform for combining institutional experience with technological innovation to build a safer, more resilient and trusted banking ecosystem."*

**Prof. B S Murty, Director, IIT Hyderabad** said, *"Hackathons create a valuable bridge between academic innovation and real-world industry requirements. By enabling students to work on complex challenges such as malicious applications, suspicious transactions and mule accounts,* ***CyberShield*** *Hackathon encourages them to develop solutions that are not only technologically innovative but also practical, scalable and relevant to the banking sector. We are pleased to collaborate with Bank of India in nurturing ideas that can contribute to a more secure digital financial ecosystem."*

The event concluded with the announcement of the winners, presentation of awards and distribution of certificates to the participants.

ఐఐటీ హైదరాబాద్‌లో ఘనంగా ముగిసిన బ్యాంక్ ఆఫ్ ఇండియా 'సైబర్‌షీల్డ్ హ్యాకథాన్ **2026'**

ముఖ్య విషయాలు:

- దేశవ్యాప్తంగా 2,936 రిజిస్ట్రేషన్లు నమోదు కాగా, ఎంపికైన 72 టీమ్‌లు మరియు వ్యక్తులు ఆర్థిక రంగంలో ఎదురవుతున్న సైబర్ సెక్యూరిటీ సవాళ్లకు సాంకేతిక ఆధారిత పరిష్కారాలను ప్రదర్శించారు.
- 

హైదరాబాద్, **28** ఆగస్టు **2026:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (IIT-H) వేదికగా ఆగస్టు 27 మరియు 28 తేదీలలో 'సైబర్‌షీల్డ్ హ్యాకథాన్ 2026' గ్రాండ్ ఫినాలేను బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవంతంగా నిర్వహించింది.

ప్రభుత్వ రంగ బ్యాంక్ (PSB) నిర్వహించిన ఈ సైబర్ సెక్యూరిటీ, ఫ్రాడ్ & ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హ్యాకథాన్ 2026ను ఐఐటీ హైదరాబాద్ సహకారంతో బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టింది. ఇది కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (DFS) మరియు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (IBA) ప్రాతినిధ్యం వహించిన ఒక ముఖ్యమైన కార్యక్రమం.

బ్యాంకింగ్ మరియు ఫైనాన్షియల్ సేవల రంగంలో ఎదురయ్యే వాస్తవ సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలను కనుగొనడం కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులు, విద్యాసంస్థలు మరియు యువ ఆవిష్కర్తల నడుమ భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

2026 ఎడిషన్ కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఐఐటీ-హైదరాబాద్ అవగాహనా ఒప్పందం (MoU) కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం, హ్యాకథాన్ వివిధ దశల నిర్వహణకు ఐఐటీ-హైదరాబాద్ సాంకేతిక, లాజిస్టికల్ మరియు ఈవెంట్ మద్దతును అందించింది.

బ్యాంక్ క్రింది రెండు సమస్య పరిష్కారాల (Problem Statements) కోసం ప్రతిపాదనలను ఆహ్వానించింది:

- సమస్య 1: మోసపూరిత మొబైల్ అప్లికేషన్‌లు (APKs) మరియు మాల్వేర్‌లను ఆటోమేటెడ్ రివర్స్ ఇంజనీరింగ్, స్టాటిక్ మరియు డైనమిక్ విశ్లేషణ, అలాగే రిస్క్ స్కోరింగ్ చేయడం కోసం జెనరేటివ్ AI (Generative AI) ని ఉపయోగించడం.

- సమస్య 2: ఆర్థిక లావాదేవీలు, ఫ్రాడ్-మానిటరింగ్ మరియు ట్రాన్సాక్షన్-మానిటరింగ్ హెచ్చరికలు (Alerts), మరియు ప్రభుత్వ సైబర్-ఫ్రాడ్ అలర్ట్‌లు/టిక్కెట్‌లను విశ్లేషించడం ద్వారా అనుమానాస్పద లావాదేవీలు మరియు 'మ్యూల్' (Mule) ఖాతాలను గుర్తించడానికి, అలాగే మ్యూల్ ఖాతాల ద్వారా అక్రమ డబ్బు చలామణిని అరికట్టడానికి సహాయపడే AI/ML-ఆధారిత పరిష్కారాన్ని అభివృద్ధి చేయడం.

ఈ హ్యాకథాన్‌కు విశేష స్పందన లభించింది, దేశవ్యాప్తంగా టీమ్‌లు మరియు వ్యక్తుల నుండి మొత్తం 2,936 రిజిస్ట్రేషన్లు వచ్చాయి. ఐఐటీ-హైదరాబాద్ మూల్యాంకన కమిటీ పరిశీలన తర్వాత, 72 రిజిస్ట్రేషన్లు (ప్రతి సమస్యకూ 36 చొప్పున) ప్రోటోటైప్ ప్రెజెంటేషన్ రౌండ్‌కు ఎంపికయ్యాయి. వీటిలో 68 టీమ్‌లు మరియు 4 గురు వ్యక్తిగత పాల్గొనేవారు ఉండి, మొత్తం 232 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆగస్టు 27న జరిగిన గ్రాండ్ ఫినాలే మొదటి రోజున, ఎంపిక చేసిన అభ్యర్థులు బ్యాంక్ సీనియర్ అధికారులు మరియు ఐఐటీ-హైదరాబాద్ ఫ్యాకల్టీ సభ్యులతో కూడిన మూల్యాంకన ప్యానెల్ల ముందు తమ ప్రోటోటైప్‌లను ప్రదర్శించారు.

ఈ పరిశీలన ఆధారంగా, ప్రతి సమస్య నుండి తొమ్మిది చొప్పున మొత్తం 18 మంది ఫైనలిస్టులు ఆగస్టు 28న జరిగిన తుది రౌండ్‌కు అర్హత సాధించారు. ఆవిష్కరణ, సాంకేతిక సమర్థత, విడమరిచి చెప్పే వీలు (explainability), స్కేలబిలిటీ, యూజర్ ఎక్స్‌పీరియన్స్ ఆధారంగా వీటిని మూల్యాంకనం చేశారు. ప్రతి సమస్య విభాగంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ఆరు విజేత పరిష్కారాలను ఎంపిక చేశారు.

సైబర్‌షీల్డ్ హ్యాకథాన్ **2026** విజేతలు

సమస్య **1:** మోసపూరిత మొబైల్ యాప్‌లు (APKs) మరియు మాల్వేర్‌ల కోసం జెనరేటివ్ AI ఆధారిత రివర్స్ ఇంజనీరింగ్, విశ్లేషణ మరియు రిస్క్ స్కోరింగ్.

- ప్రథమ బహుమతి**:** టీమ్ విజయ — అరిస్మిత ముఖర్జీ, హర్ష్ మోహతా, సార్థక్ మహేశ్వరి, చంద్రహాస్ రెడ్డి (ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బెంగళూరు నుండి)
- ద్వితీయ బహుమతి**:** టీమ్ Fi — రాహుల్ జలుత్రియా, డానిష్ వర్మ, వరుణ్ గుప్తా, అవ్‌నీత్ కౌర్ (ఛండీగఢ్ యూనివర్సిటీ, ఛండీగఢ్ నుండి)
- తృతీయ బహుమతి**:** టీమ్ లాజిక్‌ఫౌండ్రీ — మృణాలి దీపక్ పాటిల్, ప్రాజిన్ సుదర్శన్ పాటిల్, సుజల్ జితేంద్ర దేశ్‌ముఖ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గోవా నుండి)

సమస్య **2:** అనుమానాస్పద లావాదేవీలు మరియు మూల్ ఖాతాలను గుర్తించడం మరియు అక్రమ సొమ్ము చలామణిని నిరోధించడం కోసం AI/ML ఆధారిత పరిగణనలు.

- ప్రథమ బహుమతి**:** టీమ్ weAreWinners — హర్షిత్ గౌతమ్, శుభి జైన్, ఆరుషి చావ్లా, అమర్త్య సింగ్ (ఇంద్రప్రస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఢిల్లీ నుండి)
- ద్వితీయ బహుమతి**:** టీమ్ విజయ — అరిస్మిత ముఖర్జీ, హర్ష్ మోహతా, సార్థక్ మహేశ్వరి, చంద్రహాస్ రెడ్డి (ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బెంగళూరు నుండి)
- తృతీయ బహుమతి**:**టీమ్ LUNA LUPA — సంజిత్ కె ఎస్, కె ఎమ్ ప్రద్యుత్, సమత్మ భరద్వాజ్, సాయి కిషన్ ఎ (పిఇఎస్ యూనివర్సిటీ, బెంగళూరు నుండి)

ఈ పోటీకి మొత్తం ₹20.00 లక్షల ప్రైజ్ పూల్ కేటాయించారు. ప్రతి సమస్య విభాగంలో 1వ, 2వ మరియు 3వ బహుమతి విజేతలకు వరుసగా ₹5.00 లక్షలు, ₹3.00 లక్షలు మరియు ₹2.00 లక్షల నగదు బహుమతి లభిస్తుంది. అదనంగా, పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్ అందజేయబడుతుంది.

ఈ ముగింపు వేడుకలో బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ శ్రీ రజనీష్ కర్ణాటక్; IDRBT డైరెక్టర్ డాక్టర్ దీపక్ కుమార్; ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. ఎస్. మూర్తి; ఐఐటీ హైదరాబాద్ రిజిస్ట్రార్ శ్రీ వెంకట్ రావు; ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ శోభన్ బాబు; బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎమ్ & చీఫ్ రిస్క్ ఆఫీసర్ శ్రీ పి. హరి కిషన్; బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎమ్ & చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ శ్రీ సత్యేంద్ర సింగ్; మరియు బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐఐటీ హైదరాబాద్, C-DAC, IDRBT సంస్థల ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ శ్రీ రజనీష్ కర్ణాటక్ మాట్లాడుతూ — "డిజిటల్ మోసాలు రోజురోజుకూ సంక్లిష్టంగా మారుతున్న తరుణంలో, బ్యాంకులు తమ సాంకేతిక సామర్థ్యాలను నిరంతరం పెంచుకోవాల్సిన అవసరం ఉంది. సైబర్‌షీల్డ్ హ్యాకథాన్ 2026 ద్వారా ప్రతిభావంతులైన యువత ఒకచోటికి చేరి,

సైబర్ సెక్యూరిటీ సవాళ్లకు ఆచరణాత్మక పరిష్కారాలను అందించారు. దేశంలోని విద్యార్థులు మరియు నవకల్పనకర్తలలో ఉన్న ఉత్సాహం సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థకు ఎంతగానో తోడ్పడుతుంది" అని తెలిపారు.

విజేతల ప్రకటన, బహుమతుల ప్రదానం మరియు పాల్గొన్న వారికి సర్టిఫికేట్ల పంపిణీతో ఈ కార్యక్రమం ముగిసింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎమ్ & చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ శ్రీ సత్యేంద్ర సింగ్ ధన్యవాద సమర్పణ చేశారు.